


EVENING EDITION

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

4PM
www.suryaa.com
మంగళవారం
19 నవంబర్ 2024
పేజీలు: 02



## నేటి నుంచి డిగ్రీ కాలేజీలు బంద్!

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ డిగ్రీ కాలేజీల యాజమాన్యాలు నేటి నుంచి నిరవధిక బంద్‌కు సిద్ధమయ్యాయి. రూ.2వేలకోట్ల బకాయిలు విడుదల చేసే వరకూ కాలేజీల బంద్‌ను కొనసాగిస్తామని, సెమిస్టర్ పరీక్షలనూ బహిష్కరిస్తున్నట్లు తెలంగాణ డిగ్రీ, పీజీ కాలేజీల యాజమాన్యాల సంఘం ప్రకటించింది. ఈ బంద్‌లో కాలేజీలు పాల్గొనాలని ఓ ప్రకటనలో పిలుపునిచ్చింది.

## అమ్మకానికి గూగుల్ క్రోమ్..?

గూగుల్ ఏకఛత్రాధిపత్యాన్ని తగ్గించేందుకు.. దాని క్రోమ్ బ్రౌజర్‌ను విక్రయించేలా పేరెంట్ కంపెనీ ఆల్ఫాబెట్‌పై ఒత్తిడి చేయాలని అమెరికా డిపార్ట్ ఆఫ్ జస్టిస్ (డీవోజే) కోరనుంది. ఈవిషయాన్ని బ్లూమ్‌బెర్గ్ పత్రిక కథనంలో పేర్కొంది. గూగుల్ సెర్చ్ మార్కెట్‌లో అక్రమంగా ఏకఛత్రాధిపత్యం సాధించిందని ఆగస్టులో రూలింగ్ ఇచ్చిన జడ్జి వద్దే ఈ ప్రతిపాదన ఉంచాలని డీవోజే కోరనుందని ప్రచారం జరుగుతోంది. దీంతోపాటు కృత్రిమ మేధ, ఆండ్రాయిడ్ స్మార్ట్‌ఫోన్ ఆపరేటింగ్ సిస్టమ్‌కు సంబంధించిన చర్యలను సూచించాలని ఆ న్యాయమూర్తిని కోరనుంది. ఈ అంశంపై వ్యాఖ్యానించడానికి డీవోజే నిరాకరించినట్లు తెలుస్తోంది. మరోవైపు ఆ గూగుల్ ప్రతినిధి మాత్రం ఈ నిర్ణయాన్ని తప్పుపట్టారు. "డీవోజే ఓ ర్యాడికల్ అజెండాను ముందుకుతెస్తోంది. ప్రస్తుత కేసులోని చట్టాల పరిధిని దాటి ఇది ఉంది. వినియోగదారులను ఇది నష్టపరుస్తుంది" అని గూగుల్ రెగ్యులేటరీ అఫైర్స్ వైస్ ప్రెసిడెంట్ లీ అన్నే ముల్హోలాండ్ పేర్కొన్నారు.



# ఢిల్లీ టూ న్యూయార్క్
## ఇక నుంచి అరగంట ప్రయాణం

అమెరికా కొత్త అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ గెలిచాక.. ఆయన సన్నిహితుడు ఎలన్ మస్క్ నూతనోత్సాహంతో కనిపిస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వంలో కీలక పదవిని ఆయనకోసం కేటాయించారు. రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉంటూనే, మస్క్ ఇప్పుడు మరో సంచలన ప్రకటన చేశారు. అంతర్జాతీయ ప్రయాణ రంగంలో ఒక విప్లవాత్మక టెక్నాలజీని అందుబాటులోకి తీసుకురాబోతున్నట్లు ప్రకటించారు. ఎలన్ మస్క్ కు చెందిన స్పేస్ ఎక్స్ కొత్త టెక్నాలజీని అందుబాటులోకి తీసుకురానుంది. అదే స్టార్ షిప్ రాకెట్. దీని సాయంతో ప్రయాణికులు.. ప్రపంచంలోని ఏ దేశానికైనా 30 నుంచి 40 నిమిషాల్లోపు చేరుకోవచ్చు. ఈ టెక్నాలజీ అందుబాటులోకి వస్తే ఫ్యూచర్‌లో ట్రావెలింగ్ ఎలా ఉంటుందో చూద్దాం.

అమెరికా టు ఇండియా 30 నిమిషాలే జర్నీ
లాస్‌ఏంజెల్స్ టు టొరంటో - 24 మినిట్స్
ఢిల్లీ టు శాన్‌ఫ్రాన్సిస్కో - 30 నిమిషాలు
న్యూయార్క్ టు షాంఘై, హాంకాంగ్ - 39 మినిట్స్

ఇది ఎర్త్ టు ఎర్త్ స్టార్‌షిప్ రాకెట్. దాదాపు 395 అడుగుల పొడవు ఉంటుంది. స్టార్‌షిప్ రాకెట్‌లో వెయ్యిమంది ప్రయాణించవచ్చు. భూ కక్ష్య దాకా వెళ్లి, తర్వాత గమ్యస్థానం చేరుతుంది. దీంతో నిమిషాల్లో ప్రయాణం పూర్తవుతుంది.

సాధారణంగా ఢిల్లీ నుంచి అమెరికాలోని న్యూయార్క్ నగరానికి విమానం ద్వారా చేరుకోవాలంటే కనీసం 16 గంటల సమయం పడుతుంది. కానీ ఇప్పుడు ఎలన్ మస్క్ కంపెనీ స్పేస్ ఎక్స్ రాకెట్ టెక్నాలజీతో ఈ ప్రయాణ వ్యవధి 30 నిమిషాలకు తగ్గిపోతుంది. వినడానికే ఆశ్చర్యంగా ఉంది కదూ. కానీ ఇది సాధ్యమే. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ పై పనులు జరుగుతున్నాయి. మరి కొన్నేళ్లలో ఇది ప్రజలకు అందుబాటులోకి రానుందని చెబుతున్నారు. భవిష్యత్తులో అదే గనుక జరిగితే... అన్ని ఎయిర్‌లైన్స్ మూతపడే అవకాశం ఉంది లేదా గట్టి పోటీని ఎదుర్కొనే అవకాశం ఉంది.

## సన్నబియ్యం పంపిణీ ఆలస్యం!

రేషన్ కార్డుదారులకు సంక్రాంతి నుంచి సన్నబియ్యం పంపిణీ చేస్తామని ప్రభుత్వం చెప్పినా 3 నెలలు ఆలస్యమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. కొత్త ధాన్యాన్ని వెంటనే మిల్లింగ్ చేస్తే బియ్యంలో నూక శాతం పెరుగుతుందని, అన్నం ముద్దగా మారుతుందని అధికారులు తెలిపారు. కనీసం 3 నెలల పాటు ధాన్యాన్ని తప్పకుండా నిల్వ చేయాల్సి ఉంటుందన్నారు. దీంతో ఉగాది నుంచి ఈ స్కీం అమలయ్యే అవకాశం ఉంది.

## రేపే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్

మహారాష్ట్రలో మొత్తం 288 అసెంబ్లీ నియోజకవర్గాలకు రేపు పోలింగ్ జరగనుంది. మహాయుతి కూటమిలోని బీజేపీ 149, శివసేన 81, NCP 59 స్థానాల్లో పోటీ చేస్తున్నాయి. మహా వికాస్ అఘాడీ కూటమిలోని కాంగ్రెస్ 101, శివసేన (UT) 95, NCP (SP) 86 స్థానాల్లో బరిలోకి దిగుతున్నాయి. మరోవైపు ఝార్ఖండ్‌లో రెండో విడతలో భాగంగా 38 స్థానాలకు, యూపీలో 9 స్థానాలకు (ఉపఎన్నిక) రేపే పోలింగ్ జరగనుంది. ఈనెల 23న ఓట్లను లెక్కించనున్నారు.




## శబరిమలకు భారీగా అయ్యప్ప భక్తులు

శబరిమలకు అయ్యప్ప భక్తులు భారీగా తరలివచ్చారు. దీంతో శబరిగిరులు అయ్యప్ప నామస్మరణతో మారుమ్రోగుతున్నాయి. పెద్ద సంఖ్యలో మాలధారులు రావడంతో స్వామివారి దర్శనానికి 10 గంటల సమయం పడుతున్నది. సన్నిధానం నుంచి పంబ వరకు అయ్యప్ప భక్తులు క్యూలైన్‌లో వేచి ఉన్నారు. మండల పూజ ప్రారంభం కావడంతో శబరిమలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తుండటంతో ట్రావెన్‌కోర్ ఆలయ కమిటీ తగిన ఏర్పాట్లు చేస్తున్నది. ఇప్పటికే అయ్యప్ప దర్శనాల కోసం టైమ్ స్లాట్ బుకింగ్ తప్పనిసరి చేసిన దేవస్థానం కమిటీ.. దర్శన సమయాన్ని 18 గంటలకు పొడిగించింది.



'నువ్వు బతికి వేస్ట్.. చచ్చిపో' అనడంతో
## యువతి ఆత్మహత్య

తెలిసిన యువకుడు వాట్సాప్‌లో అసభ్యకర మెసేజ్‌లు చేయడంతో యువతి ఆత్మహత్య చేసుకున్న ఘటన యాదాద్రి జిల్లా భువనగిరిలో జరిగింది. హాసిని(20)కి నిఖిల్‌తో ఇంటర్‌లో పరిచయం ఏర్పడింది. తరచూ ఆమెకు వాట్సాప్‌లో మెసేజ్‌లు పెడుతూ వేధించేవాడు. ఆమె ఇన్‌స్టా అకౌంట్‌ను హ్యాక్ చేసి పోస్టులు పెట్టేవాడు. తాజాగా ఆమెను 'నువ్వు బతికి వేస్ట్.. చచ్చిపో' అని అనడంతో పాటు అసభ్యంగా దూషించడంతో హాసిని సూసైడ్ చేసుకుంది.

# రూ.213 కోట్ల జరిమానా చెల్లించబోం
## అప్పీల్‌కు వెళ్లనున్న మెటా

వాట్సప్ గోప్యతా విధానానికి సంబంధించి ది కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా నిర్ణయంతో ఏకీభవించడం లేదని మాతృ సంస్థ మెటా మంగళవారం తెలిపింది. సీసీఐ విధించిన రూ.213 కోట్ల జరిమానా ఆమోదయోగ్యం కాదని పేర్కొంది. దీనిపై అప్పీల్‌కు వెళ్లే యోచనలో ఉన్నట్లు వెల్లడించింది. 2021లో తీసుకొచ్చిన అప్‌డేట్ గురించి మెటా స్పందించింది. "మేము సీసీఐ నిర్ణయంతో విభేదిస్తున్నాం. అప్పీల్‌కు వెళ్లే యోచనలో ఉన్నాం. 2021లో తీసుకొచ్చిన అప్‌డేట్ కారణంగా వ్యక్తుల వ్యక్తిగత గోప్యతకు ఎలాంటి భంగం వాటిల్లలేదు. దీని కారణంగా ఎవరూ వారి ఖాతాలు కోల్పోవడం లేదా డిలీట్ కావడం వంటి సంఘటనలు జరగలేదు" అని మెటా ప్రతినిధి ఓ ప్రకటనలో తెలిపారు. వాట్సప్ ప్రైవసీ విధానానికి సంబంధించి 2021 ఫిబ్రవరి 8న తీసుకొచ్చిన అప్‌డేట్‌లో అనైతిక వ్యాపార విధానాలు అవలంబించినందుకు దాని మాతృసంస్థ మెటాకు సీసీఐ సోమవారం రూ.213 కోట్ల జరిమానా విధించింది. 2016 ఆగస్టు 25 నాటి విధానం ప్రకారం, ఈ విషయంలో వినియోగదారులదే తుది నిర్ణయం. అందుకు భిన్నంగా, పోటీ లేకుండా చేసుకునే విధానాన్ని



ఆచరణకు తీసుకొచ్చి, ఆన్‌లైన్ ప్రకటనల్లో మెటా గుత్తాధిపత్యం వహిస్తోందని సీసీఐ పేర్కొంది. ఇలాంటి పద్ధతులు సరికాదని, తమ వివరాలను మెటాతో పంచుకోవాలా, వద్దా.. నిర్ణయించుకునే హక్కును వినియోగదారులకు ప్రత్యేక నోటిఫికేషన్ ద్వారా ఇవ్వాలని సీసీఐ స్పష్టంచేసింది. వాట్సప్‌లో సేకరించిన డేటాను మెటా కంపెనీలతో లేదా మెటా కంపెనీల ఉత్పత్తులతో ప్రకటనల కోసం అయిదేళ్ల పాటు పంచుకోకుండా చూడాలని ఆదేశించింది.



సోనమ్‌ప్రీత్ బజ్వా అంటే చాలామందికి తెలియక పోవచ్చుగానీ 2016లో విక్టరీ వెంకటేశ్ నటించిన 'బాబు బంగారం' చిత్రంలో దండమే పెట్టుకొంటాం అనే ఓ పాటలో.. ఆ తర్వాత సుశాంత్ 'ఆటాడు కుందాం రా' సినిమా లో నటించి.. తెలుగు ప్రేక్షకులకు సోనమ్ బజ్వా పరిచయమైంది. మొదట 2014లో మన తెలుగువాడు వైభవ్ నటించిన తమిళ సినిమా 'కప్పాల్'తో సినిమాల్లోకి ప్రవేశించిన ఈ ముద్దుగుమ్మ ప్రస్తుతం పంజాబీ చిత్రాలు మాత్రమే చేస్తూ.. టాప్ హీరోయిన్‌గా, హయ్యెస్ట్ పేయిడ్ కథానాయికగా రాణిస్తోంది. సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది సోనమ్ బజ్వా నిత్యం హాటుహాటు ఫొటోలను, వీడియోలను అభిమానులతో పంచుకుంటూ కుర్రకారుకు నిద్ర లేకుండా చేస్తోంది. తరుచూ బికినీల్లో దర్శనమిచ్చే ఈ భామ.

# మత్తెక్కిస్తున్న సోనమ్



## 'ఇన్‌స్టాగ్రామ్' బాలిక హత్య..
# కీలక విషయాలు

ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన ఓ యువకుడు బాలికను హత్య చేసిన ఘటనలో కీలక విషయాలు బయటకు వచ్చాయి. విఘ్నేష్ (చింటూ) కోసం బాలిక అక్టోబర్ 20న ఇంటి నుంచి వెళ్లిపోయింది. చింటూ పెళ్లి చేసుకుంటానని నమ్మించి లైంగికంగా దగ్గరయ్యాడు. బాలిక పెళ్లికి ఒత్తిడి తేగా దండలు మార్చుకున్నారు. అందరి సమక్షంలో చేసుకుందామని పదేపదే అడగడం, అదే సమయంలో ఇన్‌స్టాగ్రామ్‌లో మరొకరితో చాట్ చేస్తోందని అనుమానించి చింటూ ఆమెను చంపేశాడు.

## ప్రభుత్వ ప్రోత్సాహం.. ఒక్కరోజే 131 ఈవీల కొనుగోలు

ప్రభుత్వ ప్రోత్సాహంతో రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నట్లు రవాణా శాఖ తెలిపింది. నిన్న ఒక్కరోజే 131 ఈవీలు కొన్నట్లు వెల్లడించింది. వీటిలో టూవీలర్లు-121, కార్లు-6, ఆటో రిక్షాలు-3, ఒక గూడ్స్ క్యారేజ్ వాహనం ఉన్నట్లు పేర్కొన్నారు. కాగా ఈవీలపై రిజిస్ట్రేషన్, రోడ్ ట్యాక్స్ మినహాయింపును ప్రభుత్వం 2026 డిసెంబర్ 31 వరకు పొడిగించింది. గతంలో ఉన్న వాహన పరిమితి సంఖ్యనూ ఎత్తేసింది.



సూర్య
www.suryaa.com
EVENING EDITION 4PM



# చిరకాల మిత్రుడితో కీర్తి సురేశ్ వివాహం.. పెళ్లి డేట్ కూడా వచ్చేసింది..?

దక్షిణాది అగ్ర కథానాయికల్లో ఒకరైన కీర్తి సురేశ్ త్వరలోనే పెళ్లి పీటలు ఎక్కబోతున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. తన చిరకాల మిత్రుడు ఆంటోనీ తట్టిల్‌తో ఏడడుగులు వేయబోతున్నారంటూ తమిళ మీడియాతో పాటు ఇటు తెలుగులో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఆంటోనీ దుబాయ్‌కి చెందిన వ్యాపారవేత్త అని తెలిసింది. వీరిద్దరూ కలిసి ఒకే పాఠశాలలనే చదివినట్లు సదరు కథనాలు పేర్కొంటున్నాయి. ఈ హైస్కూల్ ప్రేమికులు ఇప్పుడు వివాహ బంధంతో ఒక్కటి కాబోతున్నారంటూ జోరుగా ప్రచారం జరుగుతోంది. డిసెంబర్ రెండో వారంలో డెస్టినేషన్ వెడ్డింగ్ జరగనుందని సమాచారం. తాజాగా వీరి వివాహానికి ముహూర్తం కూడా ఫిక్స్ చేసినట్లు తెలిసింది. డిసెంబర్ 11, 12 తేదీల్లో గోవా (Goa)లో గ్రాండ్ వెడ్డింగ్ జరగబోతోందంట. ఈ వివాహ వేడుకకు కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే హాజరుకానున్నట్లు తెలిసింది. వెడ్డింగ్‌కు సంబంధించి కీర్తి త్వరలోనే అధికారికంగా ప్రకటించనున్నట్లు సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ వరుస కథనాలు వస్తున్నాయి.

# ఢిల్లీలో కాలుష్యం తీవ్రం



ఢిల్లీ పరిస్థితి నగర విషపూరిత వాతావరణానికి అద్దం పడుతుంది. ఢిల్లీలోని గాలి ఉక్కిరిబిక్కిరి కావడంతో ప్రజలు ఊపిరి పీల్చుకోవడం కూడా కష్టంగా మారింది. ఢిల్లీలోని గాలిని పీల్చడం ప్రతిరోజు 30 నుంచి 40 సిగరెట్లు తాగడంతో సమానం అని పలు నివేదికలు చెబుతున్నాయి. తీవ్రమైన కేటగిరీ నుంచి కాలుష్య స్థాయి ప్రమాదకర స్థాయికి చేరుకుంది. ఏక్యూఐ స్కేల్ 400 దాటిన తర్వాత ఢిల్లీలో గ్రేప్-4ని అమలు చేయాల్సి వచ్చింది. దీంతో పాఠశాలలు మూసివేయబడ్డాయి. ప్రజలు ఇళ్లలోనే ఉండాలని ప్రభుత్వం సూచించారు. చలికాలం వచ్చిందంటే ఢిల్లీలో చాలా ఏళ్లుగా ఇలాంటి పరిస్థితులు నెలకొంటున్నాయి. ఎయిర్ క్వాలిటీ లైఫ్ ఇండెక్స్ ప్రకారం, కాలుష్యం కారణంగా ఢిల్లీ ప్రజల జీవితకాలం 10 సంవత్సరాలు తగ్గుతోంది. అయినప్పటికీ ఏ ప్రభుత్వమూ దీనికి బాధ్యత వహించడానికి సిద్ధంగా లేదు.కాబట్టి ఈ పరిస్థితిలో, లాక్‌డౌన్ మాత్రమే ఢిల్లీ కాలుష్యాన్ని తొలగించగలదా? కరోనా కాలంలో లాక్‌డౌన్ విధించబడినప్పుడు వాతావరణంలో గాలి కాలుష్యం లేదు. లాక్‌డౌన్ కారణంగా గాలిలోనే కాకుండా నీరు, శబ్ద కాలుష్యం కూడా భారీగా తగ్గింది. అయితే అది మహమ్మారి సంక్షోభం.. కానీ ఇప్పుడు లాక్‌డౌన్ అమలు చేయడం సులభం అవుతుందా? అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. లాక్డౌన్ సమయంలో, ఢిల్లీ స్వచ్ఛమైన గాలి మరియు నీలి ఆకాశాన్ని చూసింది.

ఉదాహరణకు, 2020లో లాక్‌డౌన్ అయిన మొదటి 21 రోజులలో ఆనంద్ విహార్‌లో PM 2.5 స్థాయిలు మూడు వందల నుండి 101కి పడిపోయాయి. అయితే కాలుష్యాన్ని అరికట్టడానికి లాక్‌డౌన్ శాశ్వత పరిష్కారం కాగలదా అనే ప్రశ్న తలెత్తుతుంది. ఉజాలా సిగ్నస్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ వ్యవస్థాపకుడు డాక్టర్ షుచిన్ బజాజ్ మాట్లాడుతూ లాక్‌డౌన్ వల్ల కాలుష్యం తాత్కాలికంగా తగ్గుముఖం పడుతుందని, అయితే అది పరిష్కారం కాదని, కోవిడ్ సమయంలో చూసినట్లుగా దీని ప్రభావం పేదలపై పడుతుందని చెప్పారు. బ్రిటన్ యొక్క గ్రేట్ స్మోగ్ (1950) కాలుష్యం కారణంగా 12,000 మంది మరణించారు. కానీ లాక్డౌన్ విధించలేదు. బదులుగా బ్రిటిష్ ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంది. కాలుష్యానికి వ్యతిరేకంగా ఢిల్లీ కూడా ఇదే విధమైన రాజకీయ సంకల్పాన్ని ప్రదర్శించాల్సి ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఎలక్ట్రిక్ వాహనాలకు ప్రాధాన్యత ఎలక్ట్రిక్ వాహనాలకు ఛార్జింగ్ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయాలి, తద్వారా ప్రజలు పెట్రోల్, డీజిల్ వాహనాల వినియోగాన్ని తగ్గించుకుంటారు.

కాలుష్యం వల్ల కలిగే ఆరోగ్య ప్రమాదాలు, పర్యావరణ ప్రాముఖ్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలి. లండన్ లాగా ఢిల్లీ కాలుష్యాన్ని అధిగమించగలదని, అయితే దీనికి రాజకీయ సంకల్పం మరియు తీవ్రమైన ప్రయత్నాలు అవసరమని డాక్టర్ బజాజ్ చెప్పారు. వాయు కాలుష్యాన్ని ఎన్నికల అంశంగా మార్చాలి, తద్వారా దానికి ప్రాధాన్యత ఇవ్వవచ్చు. ప్రభుత్వం, ప్రజలు, నిపుణులు కలిసి పటిష్టమైన చర్యలు తీసుకుంటేే తప్ప, ఈ సమస్య కొనసాగుతుంది. షుచిన్ బజాజ్ చైనా రాజధాని బీజింగ్ ఉదాహరణను ఇచ్చారు. దాదాపు పదేళ్ల క్రితం చైనాలోని బీజింగ్‌లో ఏక్యూఐ స్థాయి 100 దాటిందని ఆయన చెప్పారు. కానీ 2013 సంవత్సరంలో, వాయు కాలుష్యాన్ని ఎదుర్కోవటానికి చైనా ఒక పెద్ద ప్రణాళికను రూపొందించింది. 2022 నాటికి, బీజింగ్ AQI 30కి పడిపోయింది. వాళ్లు AQIని మెరుగుపరచగలిగినప్పుడు భారతదేశం ఎందుకు చేయకూడదు? అని ప్రశ్నించారు.

లాక్‌డౌన్ అనేది తాత్కాలిక పరిష్కారం మాత్రమే అయితే స్థిరమైన చర్యల ద్వారా మాత్రమే నిజమైన పరిష్కారం సాధ్యమవుతుందని షుచిన్ బజాజ్ తెలిపారు.





# పోలీసుల విచారణకు డుమ్మా కొట్టిన రాంగోపాల్ వర్మ

టాలీవుడ్ వివాదాస్పద దర్శకుడు రామ్ గోపాల్ వర్మ పోలీసుల విచారణకు డుమ్మా కొట్టారు. గత వారం రామ్ గోపాల్ వర్మపై ఐటీ చట్టం కింద కేసు నమోదు అయిన విషయం తెలిసిందే. అయితే ఈ కేసుపై నేడు విచారణకు హాజరుకావాల్సి ఉండగా.. తాను రాలేనని పోలీసులకు చెప్పినట్లు తెలుస్తుంది. గత వారం ప్రకాశం జిల్లా మద్దిపాడు మండలం పోలీస్ స్టేషన్‌లో ఐటీ చట్టం కింద రామ్ గోపాల్ వర్మపై కేసు నమోదు చేశారు పోలీసులు. వ్యూహం సినిమా సమయంలో టీడీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్, నారా బ్రాహ్మణిలను కించపరిచేలా రామ్ గోపాల్ వర్మ సోషల్ మీడియాలో పోస్ట్‌లు పెట్టినందుకు గాను మద్దిపాడు టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి రామలింగం ఈ కేసును పెట్టాడు. ఇక రామలింగం ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు వర్మపై కేసు నమోదు చేశారు. అయితే ఈ కేసుపై విచారణకు హాజరుకావాల్సిందిగా.. ఏపీ పోలీసులు వర్మకు నోటీసులు ఇచ్చారు. ఈ నోటీసుల ప్రకారం మంగళవారం వర్మ కోర్టుకు హాజరుకావాల్సి ఉంది. అయితే అంతకంటే ముందే వర్మ ఏపీ హైకోర్ట్‌ను ఆశ్రయించి క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే వర్మ క్వాష్ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు వర్మ చేసిన వ్యాఖ్యల పట్ల పిటిషన్ కొట్టివేసింది. అలాగే అరెస్ట్ నుంచి తాము రక్షించలేమని వర్మ న్యాయవాదికి కోర్టు స్పష్టం చేసింది. ఏదైనా ఉంటే బెయిల్ పిటిషన్ వేసుకోవాలని సూచించింది.

# పెర్త్ టెస్ట్‌లో కెప్టెన్‌గా జస్ప్రీత్ బుమ్రా

నవంబర్ 23 నుంచి ఆస్ట్రేలియా-భారత్ జట్ల మధ్య జరగనున్న పెర్త్ టెస్టుకు టీమిండియా శాశ్వత కెప్టెన్ రోహిత్ శర్మ అందుబాటులో లేడు. రోహిత్ గైర్హాజరీలో భారత జట్టుకు వైస్ కెప్టెన్‌గా ఉన్న జస్ప్రీత్ బుమ్రా భారత టెస్టు జట్టుకు నాయకత్వం వహిస్తాడు. అయితే, అంతకు ముందు బుమ్రా సారథ్యంలో టీమిండియా ఆటతీరును ఓసారి పరిశీలిద్దాం.ముందుగా టెస్టు ఫార్మాట్‌లో బుమ్రా కెప్టెన్సీ గురించి మాట్లాడుకుంటే.. పూర్తి స్థాయి కెప్టెన్‌గా బుమ్రా కేవలం ఒకే ఒక్క టెస్టు మ్యాచ్‌లో భారత్‌ను నడిపించాడు. జులై 2021లో ఇంగ్లండ్‌తో జరిగిన జట్టుకు బుమ్రా కెప్టెన్‌గా వ్యవహరించాడు.వాస్తవానికి, 2021లో భారత్ - ఇంగ్లండ్ మధ్య ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ నిర్వహించింది. కానీ, మొదటి నాలుగు మ్యాచ్‌ల తర్వాత, కోవిడ్-19 మహమ్మారి కారణంగా వచ్చే ఏడాది అంటే 2022లో చివరి టెస్టు మ్యాచ్‌ను నిర్వహించాలని నిర్ణయించారు.దీని ప్రకారం, 2022లో నిర్వహించిన చివరి టెస్టు మ్యాచ్‌లో రోహిత్ శర్మ గైర్హాజరీలో బుమ్రా టీమిండియాను నడిపించాడు. బర్మింగ్‌హామ్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టీమిండియా ఓడిపోవాల్సి వచ్చింది. ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. దీంతో బుమ్రా సారథ్యంలోని ఏకైక టెస్టు మ్యాచ్‌లో టీమిండియా ఓడిపోవాల్సి వచ్చింది. అయితే ఆ మ్యాచ్‌లో బుమ్రా అద్భుత ప్రదర్శన చేయడమే కాకుండా స్టువర్ట్ బ్రాడ్ వేసిన ఒకే ఓవర్‌లో 35 పరుగులు చేసి సరికొత్త రికార్డు సృష్టించాడు.




# గ్లామర్‌తో ప్రగ్యా జైస్వాల్

రోజు రోజుకూ ప్రగ్యా జైస్వాల్ గ్లామర్ ఫోటో షూట్స్ పెరుగుతూ వెళుతున్నాయి. కొత్త కొత్త డ్రస్సుల్లో ఫోటోలు దిగుతూ సోషల్ మీడియాలో హీట్ పెంచుతోంది ఈ పొడుగు కాళ్ళ సుందరి.హీరోయిన్లు స్విమ్ సూట్ వేయడం కొత్త కాదు. కానీ, ఈ ఫోటోల్లో ప్రగ్యా జైస్వాల్ ను చూశారా? స్విమ్ సూట్ మీద కొత్తగా కోట్ వేశారు. గ్లామర్ ఫోటో షూట్ కు కొత్త స్టయిల్ అద్దారు ఆవిడ. ఇటీవల బాలీవుడ్ ఖిలాడీ అక్షయ్ కుమార్ సినిమా 'ఖేల్ ఖేల్ మే'లో ప్రగ్యా జైస్వాల్ నటించారు. అందులో ఆదిత్య సరసన ఆమె కనిపించారు. 'ఖేల్ ఖేల్ మే' తర్వాత ప్రగ్యా జైస్వాల్ ఫోటో షూట్స్ పెరిగాయి. బాలీవుడ్ బోల్డ్ బ్యూటీలకు స్ట్రాంగ్ కాంపిటీషన్ ఇచ్చేలా ఆవిడ ఫోటో షూట్స్ చేస్తున్నారు. స్విమ్ సూట్... పైన కోట్ వేసి... ప్రగ్యా జైస్వాల్ చేసిన ఈ లేటెస్ట్ ఫోటో షూట్ ప్రజెంట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.ప్రగ్యా జైస్వాల్ కొన్ని రోజుల క్రితం సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటో ఇది.

# బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో అత్యధిక వికెట్లు, రన్స్ తీసింది వీరే

బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ చరిత్రలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నాథన్ లియోన్ (116) కొనసాగుతున్నారు. అతని తర్వాతి స్థానాల్లో అశ్విన్ (114), కుంబ్లే (111), హర్భజన్(95), రవీంద్ర జడేజా (85), జహీర్ ఖాన్ (61) ఉన్నారు. అత్యధిక పరుగులు చేసిన రికార్డు సచిన్ టెండూల్కర్ (3262) పేరిట ఉంది. అతని తర్వాతి స్థానాల్లో పాంటింగ్ (2555), లక్ష్మణ్ (2434), ద్రవిడ్ (2143), క్లార్క్ (2049), పుజారా (2033) ఉన్నారు.

